# ట్రిలేటరల్ మోడల్స్‌పై 'సద్గురు' దృష్టి

బంజారాహిల్స్, న్యూస్‌లైన్: అంతర్జాతీయంగా విస్తరించేందుకు ట్రిలేటరల్ మోడల్స్ మీద తాము దృష్టి సారించామని సద్గురు మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ కె. విజయరాఘవన్ తెలిపారు. శుక్రవారం బంజారాహిల్స్‌లోని తాజ్‌డక్కన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పబ్లిక్, ప్రైవేట్ సిస్టంలోని వెస్ట్, ఇండియన్ ల్యాబ్స్‌ను అడ్వాన్స్‌డ్ రీసర్చ్ ల్యాబ్స్ భాగస్వామ్యాలను ఆఫ్రికా, సౌత్ ఆసియా, సౌత్ ఈస్ట్ ఆసియాల భాగస్వాములను పాల్గొనేలా చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాలకు ప్రస్తుతం గ్లోబల్ ప్రైవైటు రంగం, గ్లోబల్ డవలప్‌మెంట్ బాడీల సహకారంతో సద్గురు సారథ్యం వహిస్తుందని తెలిపారు. సద్గురుకు చెందిన ఐటీ కార్యకలాపాలు సిస్టమ్స్, సాఫ్ట్‌వేర్ డివిజన్‌లు, కస్టమైజ్డ్ ఈఆర్‌పీ సొల్యూషన్స్‌ను దేశ విదేశాల్లో ఉన్న క్లయింట్లకు అందిస్తున్నామన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న విజయరాఘవన్

సద్గురు ఎట్ రిటైల్ ఈఆర్‌పీ సొల్యూషన్‌ను వృద్ధి చేసి ఒక మేజర్ మల్టీ-సెక్టార్ రిటైల్ చెయిన్ అయినా కోర్ట్స్ (ఫిజీ) లిమిటెడ్‌కు అమలు జరిగిందన్నారు. ఈ అప్లికేషన్ నవంబరులో ప్రత్యక్షంగా అమలైందని చెప్పారు. కార్యక్రమంలో సద్గురు మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్స్ డైరెక్టర్ కె. రఘునాథన్ పాల్గొన్నారు.

# వెంచర్ ఫండింగ్‌లోకి సత్‌గురు!

హైదరాబాద్, బిజినెస్‌బ్యూరో: సంపన్న దేశాల సాంకేతిక పరిజ్ఞానాన్ని దేశీయంగా అభివృద్ధి చేసి వాణిజ్యపరంగా వర్ధమాన దేశాలకు అందించడానికి సత్‌గురు మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్ సంస్థ వెంచర్ ఫండ్‌ను ఏర్పాటు చేసింది. ఇందుకోసం ₹450 కోట్లతో ఫండింగ్‌ను ఏర్పాటు చేస్తున్నామని, ప్రస్తుతం ₹100 కోట్లు అందుబాటులో ఉన్నట్లు సత్‌గురు చైర్మన్ కన్నన్ విజయ రాఘవన్ తెలిపారు. ముఖ్యంగా ఆరోగ్యం, వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణ పరిశోధనలపై దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు. రిటైల్ విస్తరణలో భాగంగా సత్‌గురు ఎట్‌దరేట్ రిటైల్ పేరిట ఈఆర్‌పీ సొల్యూషన్‌ను మార్కెట్‌లోకి విడుదల చేసింది.